మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 8 ఏప్రిల్ 2025 

# రైతు పండించిన ప్రతి గింజను కొంటాం

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** రైతు పండించిన ప్రతి గింజను కొంటామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని మహబూబ్ నగర్ మండలం మన్యంకొండ గేట్ వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరి వేస్తే పండుగ అయ్యిందన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసి 25 లక్షల రైతు కుటుంబాల్లో సంతోషం నింపామని , రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలతో రైతులను రాజులను చేస్తున్నామని గుర్తు చేశారు. రైతులు సన్న రకం వడ్లు వేయమని ప్రభుత్వం సూచించిందని, రైతులు కూడా ప్రభుత్వం మీద భరోసాతో సన్న రకం వడ్లు పండించారని , గిట్టుబాటు ధర కల్పించామని, రైతుల నుంచి 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రేషన్ షాపుల్లో ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పిఎసిఎస్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, మల్లు అనిల్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ధర్మపూర్ నర్సింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, ఓబ్లాయిపల్లి మోహన్ రెడ్డి, గోవింద్ యాదవ్, వెంకట్ రాములు, చర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన 144 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి, గత 9 నెలలుగా కోమాలో ఉన్నారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శివకుమార్ ఇంటికి వెళ్ళి ఆయనను పరామర్శించారు. అనంతరం శివకుమార్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యంగా ఉండాలని చెప్పారు, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గారితో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తదితరులు ఉన్నారు.



**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన:** మినీ ట్యాంక్ పండుగ దగ్గర 50 లక్షల రూపాయల ముడా నిధులతో హైమాస్ట్ విద్యుత్ దీపాల ఏర్పాటుకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. సైకిల్ ట్రాక్, నడక దారి, గ్రీనరీ, తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తామని, రానున్న రెండు నెలల లోగా ప్రజలకు మినీ ట్యాంక్ బండ్ అన్ని హంగులతో అందుబాటులో తెస్తామన్నారు. పట్టణ ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా తీర్చిదిద్దామన్నారు. మినీ ట్యాంక్ బండ్ ఒక విజిటింగ్ స్పాట్ గా , వీలైనంత త్వరగా అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఫండ్స్ లేమితో ట్యాంక్ బండ్ అభివృద్ధి మధ్యలోనే ఆగిపోయిందన్నారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారితో , టూరిజం శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారితో ట్యాంక్ బండ్ అభివృద్ధి గురించి మాట్లాడడం జరిగిందని, ట్యాంక్ బండ్ అభివృద్ధికి వారు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పనిని మొదలు పెట్టినా మధ్యలో ఆపే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ట్యాంక్ బండ్ పై సాయంత్రం వేళలో ఇక్కడికి వచ్చి సేద తీరే వారికి, రాత్రి వేళల్లో ఈ దారిలో వెళ్ళే బాటసారులకు, వాహన చోదకులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. సాయంత్రం వేళ కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడ వచ్చేవారికి మంచి కాలక్షేపం కూడా ఉంటుందని ఆయన అన్నారు. ఈ ప్రాంతానికి వచ్చే ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలి అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహార్, అవేజ్ , అజ్మత్ అలి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

## - జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామంలో వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ తో పాటు కాళోజి యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వైద్య కళాశాల విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఒకే సంవత్సరంలో ఎంబీబీఎస్, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీని ప్రారంభించామని చెప్పారు. త్వరలో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ నందకుమార్ మాట్లాడుతూ నారాయణపేట మెడికల్ కాలేజీ పురోగతిలో ఉందని, కళాశాలకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, లైబ్రరీకి అవసరమైన 4 వేల పుస్తకాలను పంపిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణవేత్త కే పురుషోత్తం రెడ్డి పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దాసరి ప్రసాద్ రావు, డాక్టర్ విజయ్ సీనియర్ జర్నలిస్టు పంతంగి రాంబాబు,సామాజిక వేత్త కుంభం శివకుమార్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి , రెడ్ క్రాస్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, వైద్య నిపుణులు ఆదిత్య, చంద్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 92 ఫిర్యాదులు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 92 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ గృహాల గ్రౌండింగ్ వేగవంతం చేయాలని ఆదేశించారు.త్రాగు నీరు సమస్య పై సమీక్షించాలని,ఎక్కడైనా సమస్య ఉంటే నిధులు అవసరం ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.పంటల పరిస్థితి,విద్యుత్ సరఫరా పై కూడా దృష్టి పెట్టాలని ఆదేశించారు. రేషన్ షాప్ ల ద్వారా ప్రభుత్వం పేద కుటుంబాల కార్డ్ దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తుందని,మండల. ప్రత్యేక అధికారులు రేషన్ షాపు లను పర్యవేక్షించాలని,లబ్ధిదారుల తో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని,దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం సరఫరా చేస్తున్నందున పేదలు పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. దిశ సమావేశం ఈ నెల 16 న మహబూబ్ నగర్ ఎం.పి అధ్యక్షతన నిర్వహించ నున్నందున కేంద్ర పథకాలు అమలు పై ఆయా శాఖలు పథకాలు ప్రగతి పై నోట్స్ అంద చేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆరోగ్యకర ఆరంభం ఆశాజనక భవిష్యత్ అనే అంశం పై నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లి గర్భం లో పుట్ట బోయే శిశువు నుండి శిశువు పుట్టే వరకు తల్లి,శిశువు ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని, మాతృ శిశు మరణాలను నివారించాలని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,డి.అర్.డి. ఓ నర్సింహులు,అర్.డి. ఓ నవీన్ పాల్గొన్నారు.

# వేసవిలో అధిక ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## - వృద్ధులు, చిన్న పిల్లలు ఎండలోకి వెళ్లకుండా చూడాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** వేసవి వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి, చిన్నపిల్లలు , వృద్ధులు అవసరమైన జాగ్రత్తలు పాటించాలి. మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు బయట ఎవరూ తిరగవద్దు. ఎండ వేడిని తట్టుకునేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. వడదెబ్బ కు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఆరోగ్య శాఖ వారు నిర్వహించిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవసహాయంలతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవికాలం ప్రారంభమై జిల్లాలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరం ఉంటే తప్ప బయటకు వెళ్లకూడదని పేర్కొన్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు ఎండలోకి వెళ్లకుండా చూడాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు తాగాలని, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని, వదులు మరియు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఎండలో చెప్పులు వేసుకుని నడవాలని, తువాలు లేదా గొడుగులను ఉపయోగించాలని వివరించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు వేడి తీవ్రంగా ఉంటుందని, ఆ సమయంలో ప్రయాణాలు నివారించాలని తెలిపారు. అల్కహాల్, టీ, కాఫీ, శీతల పానీయాలను తక్కువగా తీసుకోవాలని, అధిక మాంసకృత్తులు కలిగిన ఆహార పదార్థాలను నివారించాలని సూచించారు. ఎండ కారణంగా అస్వస్థతకు గురైనవారు వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య సహాయం పొందాలని సూచించారు. వడదెబ్బలకు తగిన ప్రథమ చికిత్స త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్సా కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల్లో అంబులెన్సులు, వైద్య బృందాలు సిద్ధంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని, వడగాల్పుల నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని, వైద్య అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా తాగునీటి వసతి ఏర్పాటు చేయవలెను. ఉపాధి హామీ, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి, పనుల నిర్వహణ సమయంలో అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని తెలిపారు., రైతులు ,వ్యవసాయ కూలీలు, ఇండ్ల నిర్మాణం చేసే చోట ,పనిచేసే ప్రదేశాలలో తప్పనిసరిగా నీడ వసతి ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల్లో హైమాక్స్ లైట్స్ ల ప్రారంభం



**గుండుమాల్ మేజర్ న్యూస్ :** గుండుమాల్ మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి సురేష్ రెడ్డి గారి చొరవతో కొడంగల్ నియోజికవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి ఆదేశాలతో కొడంగల్ డెవలప్మెంట్ నిధులతో మండల కేంద్రంలోని గొల్ల గెరి, బీసీ కాలనీ లో హైమాక్స్ లైట్ ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి సురేష్ రెడ్డి ప్రారంబించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎల్ఈడి కాంతులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు గ్రామ మౌళిక సదుపాయాల కల్పనకు మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు ఎల్లేవేళలా కృషి చేస్తారని అన్నారు గ్రామ కమిటీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మా కాలనీలలో హైమాక్స్ లైట్స్ వేయించినందుకు సురేష్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు బద్రి రవి సీనియర్ నాయకులు బాలప్ప రాఘవయ్య ,వెంకట్ ,ఆంజలయ్య ,మాజీ వార్డ్ మెంబర్ కనకప్ప, పాండు ,ఉప్పరి వెంకటయ్య, చెన్నప్ప, చాకలి కిష్టప్ప, కాశప్ప, రాజు, తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా వేణుగోపాల స్వామి రథోత్సవం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల పరిధిలోని కున్సిలో శ్రీ వేణుగోపాల స్వామి మహరథోత్సవ వేడుకలు సోమవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుష్పాలు, తోరణాలతో అలంకరించిన రథోత్సవం పై స్వామి వారి ఉత్సవమూర్తి విగ్రహాలకు వేద పండితులు మంత్రోచ్చారణతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆనంతరం భక్తులు గోవిందా నామస్మరణలతో మేళ తాళాల మధ్యన మహారథోత్సవాని భక్తులు భక్తిశ్రద్ధలతో ముందుకు లాగారు. ఈ తిరుణాలకు చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటుగా హైదరాబాద్ , మహారాష్ట్ర, సరిహద్దు కర్ణాటకకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం పాల ఉట్లు కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు,యువకులు, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛభారత్ ( శ్రమదానం)



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వనపర్తి మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 విద్యార్థులు గోపాల్పేట మండల కేంద్రంలో శ్రమ దానం కార్యక్రమం నిర్వహించారు ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపు లో భాగంగా వాలంటీర్స్ బస్టాండు బంగారమ్మ గడ్డ తహసిల్దార్ కార్యాలయం లో చెత్త ఊడ్చి శ్రమదానం చేశారు గ్రామంలోని వీధుల్లో పరిశుభ్రత ఆరోగ్యం అనే నిదానంతో గ్రామ ప్రజలను చైతన్య పరుస్తూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తిలక్ రెడ్డిని ఆహ్వానించారు కళాశాల లెక్చరర్స్ బృందం చేత విద్యార్థులు సమాజం అనే అంశంపై చర్చించారు ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎస్ ప్రోగ్రాం అధికారులు పోతురాజు శ్రీనివాస్ లక్ష్మీ డాక్టర్ సుష్మ స్వామి పుష్ప దౌలమ్మ మంజుల సంజీవయ్య పాషా పరశురాం రాజన్న విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**మక్తల్ మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ సేవా భవనం నందు లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో, లయన్ డీవీ చారి అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో మెగా కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. దాదాపు 60 మంది వరకు కంటి చికిత్స కోసం హాజరు కాగా, పరీక్షించి కంటి శస్త్రచికిత్స అవసరం ఉన్న 40 మందిని ఆపరేషన్ కోసం పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఉచిత కంటి వైద్య శిబిరం ఉంటుందని, మఖ్తల్ ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ ప్రసాద్, సభ్యులు సూగురు జైపాల్ రెడ్డి, మామిళ్ల పృథ్వీరాజ్, కంటి వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి కేంద్రం ప్రారంభం

### వేణుగోపాలస్వామి ఆలయానికి 5 లక్షల చెక్కు అందజేత





**మక్తల్ మేజర్ న్యూస్ :** కొత్తసూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 27వ సంవత్సర వార్షిక అంబలి కేంద్రంను పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సోమవారం ఉదయం ప్రారంభించారు. కొత్త సూర్యనారాయణగుప్తా ఆధ్వర్యంలో సోదరులు కొత్త శ్రీనివాస్ గుప్తా, కొత్త జగదీశ్ గుప్తా, కొత్త నర్సిములు గుప్తా, డాక్టర్ కిరణ్ తదితరుల సమక్షంలో కొత్తసూగయ్య, రత్నమ్మ చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ప్రజలకు ఉచిత అంబలి కేంద్రంను ప్రారంబించారు. గత 26 సంవత్సరాల నుంచి అంబలికేంద్రంను పట్టణంలో కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, దీంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని సూర్యనారాయణ గుప్తా తెలిపారు . వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా కొత్త సూర్యనారాయణగుప్తా 5 లక్షల రూపాయల చెక్కును విగ్రహాల కొరకు, వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. బీదవారి పెళ్లిళ్లకు, పుస్తెలు, మెట్టలు, బట్టలు, బియ్యం తదితర వస్తువులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేదవిద్యార్థులు చదువుకునేందుకు ఆర్థికసాయం సైతం అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సేవాకార్యక్రమాలు చేపడుతున్న కొత్త సూర్యనారాయణగుప్తా, సోదరులకు పలువురు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, బి.చంద్రకాంత్ గౌడ్, బి కొండయ్య, రాజుల ఆశిరెడ్డి , గణేష్, కట్టా సురేశ్ గుప్తా, కోళ్ల వెంకటేశ్, దేవరింటి నరసింహారెడ్డి, గోలపల్లి నారాయణ, చిన్న హనుమంతు, బి. నర్సింలు, అన్వర్, మనన్, కావలి ఆంజనేయులు, వల్లంపల్లి లక్ష్మణ్, నీలప్ప, రహీంపటేల్, పి.రంజిత్ రెడ్డి ,శుభోదయ రాములు, మందుల నరేందర్, రవికుమార్, అమర్, కల్లూరి గోవర్దన్, చందాపూర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మత్స సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో ఎస్సార్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జిల్లా మత్స్య సహకార సంఘం మొదటి సర్వసభ్య సమావేశం సోమవారం రోజు ఘనంగా ఏ.కాంత కుమార్ జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్టు సాయికుమార్ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి రాష్ట్ర ముదిరాజ్ కోపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ వచ్చారు. జిల్లా మశ సహకార సంఘం సభ్యులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాకు జీవో 69 ద్వారా నాలుగు మినీ రిజర్వార్లు ఏర్పాటు కాబోతున్నాయని తద్వారా మష్యసంపద పెరగడం జరుగుతుందని చెప్పారు ఇంకా ఈ యొక్క నారాయణపేట జిల్లా నుంచి రాబోయే రోజుల్లో చేపల ఎగుమతి ఇతర రాష్ట్రాలకు దేశాలకు చేసే విధంగా కోల్డ్ స్టోరేజీల నిర్మాణం చేసేలా కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలు తీసుకుంటుందని తెలియజేశారు రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాకు త్వరలో మత్స్య మహిళా సంఘాలకు ఫిష్ క్యాంటీన్లు గాని ఫిష్ మార్కెటింగ్ గాని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని సభాముఖంగా తెలిపారు. కుంభం శివకుమార్ రెడ్డి గారు మాజీ డిసిసి అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. ఈ యొక్క జిల్లా మశ సహకార సంఘం చేసే తీర్మానాలు గాని కుంభం శివకుమార్ రెడ్డి గారు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మశ సహకార సంఘం సభ్యులు, డైరెక్టర్లు ,ఉపాధ్యక్షులు నరసింహనాయుడు దామరగిద్ద పిఎసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప మద్దూర్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ నరసింహ నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి గారు జిల్లా ఆర్టిఏ మెంబర్ కొషన్ రాజేష్ నారాయణపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనగిరి హనుమంతు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరఫ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

### సన్నబియ్యంతో పాటు 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలి.

### పి వై యల్ పీ ఓ డబ్లు డిమాండ్



**దామర గిద్ధ మేజర్ న్యూస్ :** ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పి వై యల్ పీ ఓ డబ్లు ఆధ్వర్యంలో దామరగిద్ద మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతి శీలం సంఘం రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి, ప్రతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి కోస్గి ప్రతాప్ లు మాట్లాడుతూ పదేండ్ల కేసీఆర్ పాలనలో ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయకుండా నిర్లక్ష్యం వహించారు. దాని మూలంగా కొత్తగా పెళ్లి చేసుకున్న వాళ్లు పదేళ్ల కాలంలో జన్మించిన పిల్లలను వివిధ రకాల లబ్ధిదారులుగా గుర్తించడం లేదు. అందుకనే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అందరికీ రేషన్ కార్డులు, 14 రకాల నిత్యవసర సరుకులు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు, 14 రకాల సరుకులు రేషన్ కార్డు ద్వారా ఇవ్వడం లేదు. అందుకని తప్పనిసరిగా అర్హత కలిగిన వారందరికీ కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని, రేషన్ కార్డు పైన వేస్తున్న సన్న బియ్యంతో పాటు 14 రకాల నిత్యవసర సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ధరలు విపరీతంగా పెరగడం వలన సామాన్య ప్రజలు తెల్ల రేషన్ కార్డు కలిగిన వాళ్లు నిరుపేదలు కాబట్టి వాళ్లకు సన్నబియ్యంతో రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆనంతరం తాసిల్దార్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం పిఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా నాయకురాలు సునీత లక్ష్మీ గజలమ్మ అరుణ ప్రగతిశీల యువజన సంఘం పివై ఎల్ జిల్లా కార్యదర్శి కోస్గి ప్రతాప్ సాయి కార్యదర్శి పెద్దింటి మధు, రైతు సంఘం జిల్లా నాయకులు రాయప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.

## జాతీయ స్థాయి యూత్ బాస్కెట్ బాల్ పోటీలకు ద్రోణ దత్త...



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ఈనెల 9 నుండి 16వ తేదీ వరకు పాండిచ్చేరి జరిగే 40వ జాతీయస్థాయి యూత్ బాస్కెట్ బాల్ బాల బాలికల ఛాంపియన్ షిప్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర యూత్ బాస్కెట్ బాల్ బాలుర జట్టుకు మహబూబ్ నగర్ కు చెందిన ద్రోణా దత్త ఎంపికైనట్లు మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాక్సూద్ బిన్ అహ్మద్ జాకీర్, నసురుల్లా హైదర్ తెలిపారు ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో ధర్నా దత్తకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ద్రోణా దత్త మరిన్ని జాతీయ స్థాయి పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం ఉపాధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, కే.శుభాన్ జి సహాయక కార్యదర్శి మహమ్మద్ ఇలియాస్ సీనియర్ క్రీడాకారులు సోహైల్ ఊర్ రెహమాన్ ఖాన్, ఫారూఖ్ ముకరం తదితరులు పాల్గొని అభినందించారు.

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కును సోమవారం అడ్డాకుల మండల పరిధిలోని పెద్ద మునగాల్ చెడ్ లో బాధిత కుటుంబ సభ్యులకు తెలంగాణలో రైతు కమీషన్ సభ్యురాలు భవాని రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ కందూర్ నాగిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి జి.విజయ మోహన్ రెడ్డి లు అందజేశారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, వెంకట్ రాములు, సుదర్శన్ తదితర మండల, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
### - ఎంఈఓ నాగ్యా నాయక్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** సోమవారం మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం ఆవరణంలో మండల విద్యాధికారి నాగ్యా నాయక్ ఆధ్వర్యంలో 20మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ,ప్రతి పౌరుడు ఒక మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుటలో తన వంతు పాత్ర పోషించాలని,ప్రస్తుత పరిస్థితుల్లో అంతరించిపోతున్న అడవులను కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు,టీఎస్ మండల అధ్యక్షులు యాదయ్య,కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్,పిఆర్టీయు టీజి మండల అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి,కార్యదర్శి రామకృష్ణ యుటీఎఫ్ కిసాన్,వివిధ సంఘాల రాష్ట్ర కార్యవర్గం శ్రీనివాస్,భూపతి సింగ్,శ్రీనివాస్ సిఆర్పి జనార్దన్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం పరిరక్షించుకోవడం మన అందరి బాధ్యత



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె ఎం నారాయణ. మాజీ ఎంపీపీ శాంతి బాయ్ అన్నారు. జై బాపు. జై భీమ్. జై సన్నివిదాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలో ఆముదాల గడ్డ తాండ. గాదిర్యాల్. బోరింగ్ తాండ లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం.కుల మత వివక్షలతో ప్రజలకు విడదీయాలని చూస్తున్నదని అలాంటి వాటిని నమ్మకుండా ప్రజలు ఐక్యమత్యంతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముకుందం. వేణుగోపాల్ రెడ్డి. కేశవులు. బాలరాజ్. రాజేందర్. తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను తగ్గించాలి.
### ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ వద్ద గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి అని ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, లను పెంచి సామాన్య మానవులు విపరీతమైన భారాన్ని మోపిజీవించ పరిస్థితిలో ఉన్నప్పటికీ పేద ప్రజలను ఆదుకోవడం పోయి మళ్లీ ఈ రేట్లు పెంచి నట్టేట ముంచిన బిజెపి ప్రభుత్వం డిజిలు పెట్రోల్ గ్యాస్ పెంచి పేద మధ్యతరగతి ప్రజలు నడ్డి విరిచిందని అన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలతో రవాణా తదితర వాటిపై భారం పడి నిత్యవసర వస్తువులు పెరిగే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

## పియు వీసీగా రమేష్ బాబు నియామకం



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయం నూతన రిజిస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య రమేష్ బాబు ను సోమవారం పాలమూరు విశ్వవిద్యాలయం బోధనేతర ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పరిపాలన భవనంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,అసిస్టెంట్ రిజిస్టర్ వెంకటేశ్వరరావు ,సూపరిండెంట్ రవీందర్ ,సంఘం అధ్యక్షులు జేఆర్ రామ్మోహన్ జి ,మనోహర్ రామేశ్వర్ ,జాహ్నవి ,మహేందర్ ,ఉపాధ్యక్షులు పర్వతాలు ,రాగిణి ,ప్రధాన కార్యదర్శి బుర్రన్న ,కోశాధికారి రాజేందర్, మానస ,రాము ,శ్రీనివాసులు ,నరసింహ గౌడ్ ,శ్రీను ,చంద్రశేఖర్, మధూళిక ,అభి ,శ్రీనాథ్ ,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పదవ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనం ప్రారంభం

### - తొలిరోజు 7018 జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి - డీఈఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల పత్రాల మూల్యాంకనం సోమవారం ప్రారంభమైందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైన జవాబు పత్రాల మూల్యాంకనమును 25 గదుల్లో ఈ ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్నామని, మొత్తం 384 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు,64 మంది చీఫ్ ఎగ్జామినర్లు,130 మంది, స్పెషల్ అసిటెంట్లు,50 మందిని అదనంగా పరీక్ష పేపర్ల దిద్దుబాటు ప్రక్రియలో పాల్గొంటున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలకు చెందిన సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. వీరందరూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చిన సుమారు 1,3,4461 విద్యార్థుల పేపర్లు ఈనెల 15వ తేదీ నాటికి దిద్దాల్సివుంటుందని అన్నారు. స్పాట్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. సోమవారం తొలిరోజు రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 913, హిందీ 1044, ఇంగ్లీష్ 634, లెక్కలు 1043, ఫిజికల్ సైన్స్ 1464, బయోసైన్స్ 843, సోషల్ 1077 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు తెలిపారు. తొలిరోజు మొత్తం 7018 పేపర్లు మూల్యాంకనం చెయ్యడం జరిగిందని ప్రతి ఉపాధ్యాయుడికి రోజుకు 40 పేపర్లను మాత్రమే దిద్దేందుకు వీలు ఉంటుందని అన్నారు. అత్యంత పకడ్బందీగా జాగ్రత్తగా మూల్యాంకన కార్యక్రమాన్ని జిల్లాలో సజావుగా పూర్తి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఎసి రాజశేఖర్ రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నాగపూర్ గ్రామ రేషన్ దుకాణం లో సన్న బియ్యం పంపిణి పథకం ప్రారంభం



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఏప్రిల్ నెల నుండి తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులు అందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయాలని తీసుకున్న నిర్ణయం అందరికి తెలిసిందే, అందులో భాగంగా సోమవారం నాగపూర్ గ్రామం లోని రేషన్ దుకాణం లొ మండల తహసీల్దార్ లక్ష్మి దేవి సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమం ప్రారంభించారు.ప్రభుత్వం తీసుకున్న ఈ పతకం ప్రజలందరికీ అందలని,తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులందరు సన్న బియ్యం తీసుకోవాలన్నారు. మండలం లొ అన్ని రేషన్ దుకాణలలో సన్న బియ్యం అందజేస్తున్నటు తహసీల్దార్ తెలిపారు. రేషన్ డీలర్ లు ఎక్కడ కూడా అవకాతావాకాలకు, అక్రమాలకు పాల్పడొద్దని ఆమె సూచించారు. డీలర్ ఎవరైనా సమస్య లు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమం లొ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో ఒక నూతన రేషన్ కార్డ్ కూడా రాలేదని, లబ్ధిదారులకు ఎవ్వరికి సన్నబియ్యం ఇయ్యలేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంపన్నులకైనా, సామాన్యులకైన సమాన భోజనం అందించాలన్న మంచి ఉద్దేశంతో, ప్రతిష్టత్మాకంగా సన్న బియ్యం పథకం ప్రారంభించింది. అలాగే ప్రస్తుతం రేషన్ కార్డు లు ఉన్న వారికి సన్న బియ్యం పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లొ ఆర్ ఐ శంకర్, సింగల్ విండో చైర్మన్ లోడే రఘు యాదవ్, మాజీ ఎంపిటీసీ నాగం కరుణాకర్ రెడ్డి,నాగం ప్రతాప్ రెడ్డి, లోడే శ్రీశైలం,మరికంటి వేణు యాదవ్, కేశవులు,సుల్తాన్ అలీ, అజయ్ గౌడ్, జమ్ములు, పరుశరాముడు, నరహరి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నిండు గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్

### - రక్తదానం -ప్రాణదానం. కానిస్టేబుల్ గోవర్ధన్
### - మానవత్వంతో స్పందించిన ఫౌండేషన్ గోవర్ధన్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రాణాపాయ స్థితిలో గర్భిణీ స్త్రీకి రక్తదానం చేశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు సోమవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే మహబూబ్నగర్ జిల్లా కోటకదిర గ్రామానికి చెందిన సంధ్య డెలివరీ కోసం పాలమూరు జిల్లా ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వడం జరిగింది. రక్తహీనత కారణంగా బ్లడ్ తక్కువగా ఉంది.వెంటనే బి పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలి లేకపోతే ఆమె ప్రాణాలకు ప్రమాదం అని డాక్టర్స్ చెప్పడంతో బ్లడ్ కోసం అన్ని బ్లడ్ బ్యాంకు లలో ఎంత వెతికిన లేకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానికుల సమాచారం మేరకు కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించడంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు వెంటనే పాలమూరు జిల్లా జడ్చర్ల కేంద్రానికి చెందిన ఫౌండేషన్ మెంబెర్ కాచిగూడ రైల్వే స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గోవర్ధన్ కు తెలుపగా 2 నిమిషాల్లో మానవత్వ హృదయంతోస్పందించి జడ్చర్ల నుంచి వచ్చి నిండు గర్భిణీకి రక్త దానం చేశారు.ఆరోగ్యావంతమైన యువతీ, యువకులు మీ యొక్క బ్లడ్ గ్రూప్స్ తెలుసుకొని సాటి మనిషి ఆపదలో ఉన్నపుడు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు.ఈ కార్యక్రమం లో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, ఫౌండేషన్ మెంబెర్స్ గోవర్ధన్,శిరీష కుటుంబ సభ్యులు , ల్యాబ్ టెక్నిసియన్స్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరు వారి కార్డులను తీసుకోవాలి

### - తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి అడక్ కమిటీ మెంబర్ కొప్పుల రమేష్



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క కార్యకర్త వారి యొక్క ఐడి కార్డులను తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి అడక్ కమిటీ మెంబర్ కొప్పుల రమేష్ కోరారు. సోమవారం తెలుగుదేశం పార్టీ సమావేశంలో కొప్పుల రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరు వారి యొక్క కార్డులను ఆయా తాలూకాలో ఉన్న ఇన్చార్జిలతో సభ్యత్వకార్డులను పొందాలని తెలియజేశారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో సభ్యత్వం తీసుకున్నవారు కార్డును పార్లమెంట్ అధికార ప్రతినిధి కొప్పుల రమేష్ ద్వారా తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేసి పార్టీని గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కొరకు కృషిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు అదేవిధంగా త్వరలో గ్రామస్థాయి నుంచి పార్టీ కమిటీలు వేయబడతాయని అన్నారు పార్టీ కొరకు ఇన్నాళ్లు కష్టపడి పని చేసిన వ్యక్తులకు మొదటి స్థానం ఇవ్వబడుతుందని అన్నారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీని వీడిన నాయకులు కార్యకర్తలు తిరిగి మళ్లీ పార్టీలో చేరడానికె నాయకులు కార్యకర్తలు చాలా ఉత్సాహంగా ఉన్నారని కూడా తెలియజేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకోసం విద్యార్థుల కొరకు మహిళల కొరకు అభివృద్ధి కొరకు కృషి చేసిన పార్టీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ పేద ప్రజల కొరకు ఎంతో సేవనందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ప్రజలు తిరిగి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని కోరుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ కొరకై ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానున్నదని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాము పట్టణ ఉపాధ్యక్షులు శ్రీరామ యాదగిరి ఎండి సుల్తాన్ శ్రీకాంత్ సుబ్బారెడ్డి శ్రీనివాసులు నాగరాజు శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 37 ఫిర్యాదులు



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (37) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సి ఏం ఆర్ ఎఫ్ చెక్ ల పంపిణి



**రేవల్లి మేజర్ న్యూస్ :** సోమవారం వనపర్తి ఎమ్మెల్యే కార్యలయం వద్ద నాగపూర్ గ్రామనికి చెందిన కల్యాణలక్ష్మి, సి ఏం ఆర్ ఎఫ్ చెక్ లను ఎమ్మెల్యే మేఘ రెడ్డి నాగపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ నాగం కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కారణాకర్ రెడ్డి మాట్లాడుతూ నాగపూర్ గ్రామంలో రెండు సి ఏం ఆర్ ఎఫ్ చెక్ లు, రెండు కల్యాణలక్ష్మి చెక్ లు లబ్దిదారులకు రావడం జరిగిందని, అవసర సమయంలో గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే మేఘ రెడ్డి అండగా నిలిచి ప్రభుత్వం తరపున వారికి సహాయం చేసినందుకు ఆయనకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

### బీజేపీ జండా ఆవిష్కరణ చేసిన బీజేపీ నాయకులు





**రేవల్లి మేజర్ న్యూస్ :** సోమవారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కేశంపేట్ పాత తండా మరియు నాగపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.మండలం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే అన్ని అభివృద్ధి కార్యకమాలు ప్రజలకి చేరే విధంగా చూస్తా మని, అందుకోసం బీజేపీ పార్టీ తరపున కృషి చేస్తామని అజయ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి మనీ వర్ధన్ సాగర్ , బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్స్ అజయ్ గౌడ్గా, ఎస్టి మోర్చా నాయకులు తిరుపతి నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జమ్ములు, యువమోర్చా కార్యదర్శి పరశురాం పాల్గొనడం జరిగింది.

### రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు జిరాక్స్ పత్రలు మండల ఆఫీస్ లో సమర్పించాలి. -ఎంపీడీఓ పి సుదర్శన్

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** మండలములోని అన్ని గ్రామ పంచాయతి ప్రజలకు , రాజీవ్ యువ వికాస్ పథకములో దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తుతో పాటు ఆదార్ కార్డు రేషన్ కార్డు లేదా ఆదాయ దృవీకరణ పత్రము కుల ధృవీకరణ పత్రము (తెలంగాణ ఏర్పడిన తర్వాతది) శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకముల కోసం) సదరము సర్టిఫికేట్ (పి.డబ్ల్యు.డి ల కోసం) పట్టాదారు పాస్ పుస్తకము ( వ్యవసాయ పథకముల కోసం ) ఫోటో ( పాస్ పోర్ట్ సైజ్ ) హార్డ్ కాపీలు రెండు పాత్రలు మండల పరిషత్ కార్యాలయము నారాయణపేట యందు సమర్పించగలని నారాయణపేట ఎంపీడీఓ పి సుదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేసారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుకు గడువు పెంపు



**వంగూరు మేజర్ న్యూస్ :** రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుకు ఈనెల 14వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పెంచినట్లు ఎంపీడీవో బ్రహ్మచారి తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఈబీసీ కార్పొరేషన్ల ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం సబ్సిడీ రుణాలకు నిరుద్యోగ యువతీ యువకులు మీసేవ ఇంటర్నెట్ ఆన్లైన్ సెంటర్ల ద్వారా ఈనెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# సలేశ్వరం జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** సలేశ్వరం జాతరకు అధికారులందరూ సమన్వయముతో పని చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో, అదనపు కలెక్టర్, దేవసహాయం, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి తో కలిసి జిల్లా లోని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచు ప్రజల ఆరాధ్య దైవం సలేశ్వర లింగమయ్య జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 11, 12, 13 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు కావలసిన సదుపాయాలను, వసతులను కల్పించాలని, అధికారులను ఆదేశించారు. దట్టమైన నల్లమల్ల అటవీ ప్రాంతంలో లోయలలో కొలువై వున్న లింగమయ్య దర్శనార్థం ఇతర రాష్ట్రాలు, రాష్ట్రం నలుమూలల నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చే సలేశ్వరం జాతర కు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి స్థాయిలో చేపట్టాలని ఆదేశించారు. జాతర రోజుల్లో వైద్య అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో జాతరలో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులను నిర్వహించడంతో పాటు ఎక్కడ కూడా అపరిశుభ్రత లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్, బందోబస్తు, ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులు తమ విధులు సక్రమంగా నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ కోరారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఆర్ డబ్ల్యు ఎస్, అధికారుల్ని ఆదేశించారు. సలేశ్వరం జాతరకు జిల్లాతో పాటు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వస్తారని ప్రజలకు సరిపడ రవాణా సదుపాయం కల్పించాలని ఆర్ టి సి అధికారులను ఆదేశించారు. సలేశ్వరం జాతరకు భక్తులకు ఎక్కువగా వచ్చే అవకాశమున్నందున అందుకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేయాలని కలెక్టర్ సూచించారు. సలేశ్వరం జాతర సమయంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా అటవీ అధికారులు సరైన రోడ్డు సౌకర్యం కల్పించాలని, మూడు రోజుల పాటు జరుగునున్న జాతరలో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని డిటి డబ్ల్యు ఓ అధికారులను ఆదేశించారు. గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సరైనా చర్యలు చేపట్టాలని, ఐ టి డి ఎ అధికారులను ఆదేశించారు. అచ్చంపేట ఆర్డీవో సలేశ్వరం జాతర నోడల్ అధికారిగా పని చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.

# సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన

### - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రజా పాలన ప్రభుత్వం తెలంగాణలోని పేదవాడు కడుపు నింపుకోవడమే కాదు. సంపన్నులు తినే సన్నబియ్యం తింటూన్నారని సరిత అన్నారు. సోమవారం గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండల కేంద్రానికి చెందిన హరిజన ముద్దమ్మ తిప్పన్న ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో వడ్డించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ?వారి కుటుంబ,మహిళ సభ్యులతో కలిసి భోజనం చేశారు. సరిత తో మహిళలు ముచ్చట్లు చెప్పుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో దొడ్డు బియ్యం అందించడంతో సరైన తిండి తినక పోతుంటిమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడంతో కడుపునిండా తింటున్నామని సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి కి సరిత కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సరిత మాట్లాడుతూ పేదవాడి ఇంట్లో సన్నబియ్యంతో అన్నం రుచిని స్వయంగా చూడడం సంతోషంగా ఉందన్నారు.రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం మన ముఖ్యమంత్రి చేపట్టారు తెలిపారు. ఈ పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, 80 శాతానికి పైగా బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ నిరుపేద ప్రజలు లబ్ది పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపాలెం ఆనంద్ గౌడ్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, గుంతబాయి శ్రీను,తిరుపతి,సూరి,సురప్ప, రామకృష్ణ,నందిన్నె ఆంజనేయులు,పటేల్ శ్రీనివాసులు,వెంకటేష్ నాయడు,యర్సన్ దొడ్డి గోవింద్, రాఘవేంద్ర, నరేష్,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,పద్మరెడ్డి, రంగస్వామి,రాజారెడ్డి, రహీం,జంగిలప్ప,సిద్దన్ గౌడ్, మహదేవ్,రామన్ గౌడ్, మహేష్, తాయన్న, డికే,సాయన్న, నర్సింహులు తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

### - గద్వాల పట్టణ,మండల పలు గ్రామాల లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరిత తిరుపతయ్య క్యాంప్ కార్యాలయంలో వైద్యం ఖర్చుల నిమిత్తం పేదలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధికి దరఖాస్తులు చేసుకున్న గద్వాల పట్టణ,మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 30 మందిలో గద్వాల పట్టణానికి చెందిన ఇద్దరూ లబ్ధిదారులకు 1,88,000/- గద్వాల మండలానికి చెందిన ఇరవై ఎనిమిది మంది లబ్ధిదారులకు 11,15,400/- మొత్తం 13,03,400/- రూపాయల విలువ గల చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. కాంగ్రెస్ పార్టీ ఆయా గ్రామాల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. సకాలంలో ప్రభుత్వం చెక్కులు అందజేస్తుడడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత కు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని సరిత అన్నారు, వైద్య%శీ% ఖర్చులు నిమిత్తం దరఖాస్తు చేసుకున్న అర్హులైన అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైనా చెక్కులను అందించడం జరిగిందని,రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదర స్వభావాన్ని చూపిస్తున్నారని అన్నారు,గత ప్రభుత్వంలో వాళ్ల పార్టీ బీఆర్ఎస్ పార్టీ వాళ్ళకే ప్రభుత్వ పథకాలు అందేవని,ప్రజా ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందుతున్నట్లు తెలిపారు,ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులు అందరు వినియోగించుకోవాలని తెలిపారు,ప్రజలందరూ సీఎంఆర్ఎఫ్ పథకం పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రజలందరికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,డిటిడిసి నర్సింహులు, జమ్మిచేడు ఆనంద్, నాగరాజు,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,పాతపాలెం ఆనంద్ గౌడ్,మాల శ్రీనివాసులు,పులిపాటి వెంకటేష్,రాజారెడ్డి,కృష్ణయ్య గౌడ్, అనంతపురం రాములు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, కృష్ణమూర్తి, రవీందర్ రెడ్డి, జలీల్,ఆంజనేయులు, ఇమ్మనేయిల్, రహీం, దడవాయి నర్సింహులు,మండల అధ్యక్షులు,లబ్ధిదారులు,పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిసరాలు, స్థితిగతులను పరిశీలించిన ప్రధానోపాధ్యాయులు డి.గౌరీశంకర్











**దరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పేరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉప్పేరు కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల నెట్టెంపాడు విద్యార్థులు 20 మంది ఇద్దరు టీచర్లు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహించిన ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా ఉప్పేరు హైస్కూల్ ను సందర్శించి పాఠశాల పరిసరాలు ,స్థితిగతులను గమనించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలను క్లాస్ రూముల్లో బోధించే బోధనను, సైన్స్ ల్యాబ్ , కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ కుకింగ్ %డ% డైనింగ్ హాల్ , స్పోర్ట్స్ రూమ్, ప్లే గ్రౌండ్ ,ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్, డిజిటల్ క్లాస్ రూమ్స్, స్టేజ్ టీచర్స్ స్టాఫ్ రూమ్స్ , వాష్రూమ్స్ అండ్ టాయిలెట్స్ ,ఒకేషనల్ విద్య కోర్సులలో భాగంగా బ్యూటీ వెల్ నెస్, అప్పరల్ స్టిచ్చింగ్ విభాగాలను, క్రాఫ్ట్ మరియు డ్రాయింగ్ విభాగాలను పరిశీలించి ఆయా కోర్సులకు సంబంధించిన ఉపాధ్యాయులతో ఇంటరాక్ట్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గౌరీశంకర్ నెట్టెంపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రామకృష్ణా రెడ్డి ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది. ఈ ఫీల్డ్ విజిట్ వల్ల విద్యార్థులు మోటివేట్ అయి హైస్కూల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆసక్తి చూపడం జరిగింది.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో బిజెపి 45వ ఆవిర్భావ వేడుక సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జెండా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 1980 సంవత్సరంలో మొట్టమొదటగా స్థాపించిన మన బిజెపి పార్టీ కేవలం ఇద్దరు ఎంపీల గెలుపుతో మొదలై నేడు భారతదేశంలో 15 రాష్ట్రాలలో సొంతంగా, ఐదు రాష్ట్రాలలో ఎన్డీఏ కూటమి తో ప్రభుత్వాన్ని నడుపుతుంది అన్నారు. అదేవిధంగా ప్రపంచ దేశాలు సైతం మెచ్చుకునే విధంగా మన ప్రియతమ నాయకుడు, మన దేశ ప్రధానమంత్రి,గౌరవనీయులు నరేంద్ర మోదీ ప్రజా సంక్షేమపాలన కొనసాగిస్తున్నాడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి మండల గ్రామ నాయకులు దుప్పల్లి ఆంజనేయులు, మదనాపురం అమర్నాథ్ శెట్టి , పరశు రాముడు తిరుమలాయపల్లి శ్రీనివాస్ లు, కురుమన్న, కొండన్న, బురాన్, యాదగిరి, అజ్జకొల్లు వడ్డే రాజు, చంద్రయ్య గౌడ్, బంగారు రవి గార్లు మరియు నరసింహ గౌడ్, లక్ష్మణ గౌడ్, వడ్డె పరుశురాం తదితరులు పాల్గొన్నారు

## కేంద్రమంత్రి ,ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చిన స్త్రీనిధి ఉద్యోగ నాయకులు



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం వివిధ శాఖలలో తొలగించిన రిటైర్డ్ ఉద్యోగులలో ఎవరిని తిరిగి తీసుకోకుండా ప్రభుత్వానికి సూచించాలని కోరుతూ స్త్రీనిధి ఉద్యోగ సంఘ%శీ% నాయకులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే కూన%శీ%నేనీ సాంబశివరావు ను కలిసి వినతి పత్రం సమర్పించారు .స్త్రీనిధి సమాఖ్యలో టెర్మినేట్ కాబడిన మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి తిరిగి కొనసాగేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని సంస్థలో 14 సంవత్సరాలుగా ఆయన ఎండిగా కొనసాగుతున్నారని ఆయనపై పలు ఆరోపణల నేపథ్యంలో వేసిన ఎంక్వయిరీ ని అడ్డుకొని తిరిగి రెన్యువల్ తెచ్చుకున్నారని, ఇటీవల తొలగించిన రిటైర్డ్ ఉద్యోగులలో విద్యాసాగర్ రెడ్డి కూడా టర్మినేట్ చేయబడినప్పటికీ సంస్థ బాధ్యతలు పూర్తిస్థాయిలో వేరొకరికి అప్పగించకపోవడం, తిరిగి కొనసాగేందుకు ఆయన ప్రయత్నాలు కొనసాగిస్తున్న నేపథ్యం లో ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారని విద్యాసాగర్ రెడ్డి రెన్యువల్ కు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా 5000 కోట్ల స్త్రీనిధి సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్ గా ఐఏఎస్ స్థాయి అధికారికి పూర్తి స్థాయి బాధ్యతలు అప్పజెప్పేలా ప్రభుత్వానికి సూచించడంతోపాటు స్త్రీనిధి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో మద్దతుగా నిలవాలని స్త్రీనిధి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగపూర్ రాము,ఉద్యోగులు కేంద్రమంత్రి ,ఎమ్మెల్యేను కోరారు.



## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన

### గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అల్వాలపాడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని బాసు హనుమంతు నాయుడు అన్నారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని గ్రామ ప్రజలు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మేడికవర్ హాస్పిటల్ వారు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బాసు హనుమంతు నాయుడు ప్రారంభించారు.అనంతరం బాసు హనుమంతు నాయుడు ను గ్రామస్తులు మరియు వైద్య సిబ్బంది శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు నిత్యం పొలం పనుల్లో నిమగ్నమవుతుంటారన్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వల్ల రుగ్మతలు ఉంటే తెలుస్తాయని, వాటిని ఎలా అధిగమించాలో డాక్టర్ తెలియజేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా వైద్యుల బృందం గ్రామస్తులు వివిధ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్న మెడికవర్ హాస్పిటల్ బృందాన్నికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్లు మహేశ్వర్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, ఖాదర్ పాషా, మాజీ సర్పంచ్ ప్రతాప్,ఎస్.రామునాయుడు,వెంకటేష్ నాయుడు,రామకృష్ణ,దామోదర్,యామారెడ్డి,గోపాల్ రెడ్డి,తిరుమలేష్ నాయుడు,మద్దిలేటి, మునీ మౌర్య,టిఆర్ఎస్ లీడర్ ఆర్ఎంపి రాఘవేందర్,గోల జనార్దన్, అబ్రహం,రవీందర్,వెంకటేష్,చిన్న నరసింహ,ఎరిగేరి గోవిందు,కామేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ వేడుకలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని కందెన్ పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో పూజలు చేసి తెలుగు దేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గ హడక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ అని ,తెలుగుదేశం పార్టీ ఒక విశ్వవిద్యాలయం కార్యకర్తలను తయారుచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి ఈనాటికి బలమైన పునాదులు ఉన్నాయి. కాబట్టి తెలంగాణ మొత్తం తెలుగుదేశం కార్యకర్తలు సైనికుల మాదిరిగా పనిచేసి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకోస్తాం అన్నారు.రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఒక బలమైన పార్టీగా ఎదుగుతుంది అని ,అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు చేసిన పనులను ఈరోజుకు తెలుగుదేశం పార్టీ పేదవారి గుండెల్లో చిరస్థాయిగా ఉన్నది. ఆ రోజు అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత అన్నా ఎన్టీఆర్ ది అదేవిధంగా ఎన్టీఆర్ తర్వాత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత హైదరాబాదులో హైటెక్ సిటీ నిర్మించి అదేవిధంగా ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఔటర్ రింగ్ రోడ్ సైబరాబాద్ నగరము నిర్మాణం చేసి హైదరాబాద్ నగరమును ప్రపంచ పటంలో నిలిపిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు.చంద్రబాబు నాయుడు మళ్ళీ తెలంగాణలో తిరిగితే మాకు పుట్టగతులు ఉండవని కొన్ని రాజకీయ పార్టీలు అనుకుంటున్నాయి.రాబోయే రోజుల్లో తెలంగాణలో చంద్రబాబు నాయుడు పర్యటిస్తారు.వాటిని బలోపేతం చేస్తారు ,అని ఈ సందర్భంగా తెలియచేశారు.ఇట్టి కార్యక్రమంలో పార్లమెంట్ హడక్ కమిటీ మెంబర్ రాముల యాదవ్ ,తిమ్మారెడ్డి ,మొగులప్ప ,ఈరన్న గౌడ్ ,వెంకటప్ప ,రమేష్ ,వెంకటప్ప ,అశోక్ రాములు ,నరేష్ ,బాలరాజ్ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దావకానను ప్రారంభించాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలపరిధిలోని కారువంగ గ్రామంలోపల్లె దావకానను ప్రారంభించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు సోమవారం .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామీణ ప్రాంత ప్రజలకిమెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతోప్రభుత్వం గ్రామ దామఖానాలను ఏర్పాటు చేసిందనిదాబాకానుల కోసం12 లక్షల రూపాయల అంచనా తోనిర్మాణాలు చేపట్టిందనినిర్మాణాలు చేపట్టిపనులు పూర్తయినభవనాలు ప్రారంభించకపోవడంతోచెదలు పట్టి దుస్థితికి వచ్చిందనితెలిపారు.అధికారుల నిర్లక్ష్యంతోదావకానలు ప్రారంభించకపోవడం వలనపేద ప్రజలువైద్యం కోసంఆర్ఎంపి వైద్యుల దగ్గరకి వెళ్లివేల రూపాయలు ఖర్చు పెట్టుకుంటున్నారనిఅదే దావకానను ప్రారంభిస్తేపేద ప్రజలందరూవైద్యం చేయించుకోవడానికిఅందుబాటులో ఉంటుందని తెలిపారు.ఎమ్మెల్యే గారు చర్య చేసుకొనిఅధికారులతో మాట్లాడిదావకానను ప్రారంభిస్తే కారువంగా చుట్టుపక్కలగ్రామ ప్రజలకువైద్యం అందుబాటులోకి వస్తారని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటేపోరాటాన్ని తీవ్రతరం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోపాసు లక్ష్మణ్.నాయకులు కోడెల భగవంతు, మల్లేష్, కృష్ణయ్య, చిన్న వెంకటయ్య కాశన్న మహిళలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలను ఆదుకోవాలి. దేవరకద్ర ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ వద్ద ఉపాధి కూలీలు సోమవారం ధర్నా చేశారు. మున్సిపాలిటీగా మారిన తర్వాత దేవరకద్ర పరిధిలోని మీనిగోనిపల్లి,గోప్లాపురం, బల్సుపల్లి,చౌదర్పల్లి,దేవరకద్ర లో ఉపాధి పనులు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ దేవరకద్ర ను మున్సిపాలిటీ చేయడంతో మాకు ఉపాధి హామీ పథకంను రద్దు చేయడం జరిగింది.దీంతో ఉపాధి లేకుండా మా కుటుంబాలు రోడ్డున పడ్డాయని వాపోయారు.కావున వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఉపాధి పనులను తిరిగి ప్రారంభించాలని,లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తానన్నారు.అనంతరం స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావుకు ఉపాధి కూలీలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఇసుక అందేలా చూడండి రిటైర్డ్ ఉద్యోగి కలెక్టర్ కు వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** సొంత ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అందడం లేదని, ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎన్.కిష్టయ్య సోమవారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి కి వినతి పత్రం అందజేశారు. నాలుగున్నర ఏండ్ల కింద రిటైర్డ్ అయిన తాను పట్టణంలోని బైపాస్ వద్ద 150 గజాల స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టినప్పటి నుండి ఇసుక లభించడం లేదని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇసుక సరఫరా చేసేలా చూడాలని కోరారు.

## - సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మ గౌరవ పథకం....
## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్....
## - తప్పకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు....
## - ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి.....



**నర్వ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మ గౌరవ పథకం అని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.

సోమవారం రోజు కలెక్టర్ నర్వ మండలంలోని లంకాల గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... సన్న బియ్యం పథకం గొప్పదని, సీఎం రేవంత్ రెడ్డి పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. రేషన్ కార్డుదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయిందని, అయితే ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తున్నదని, ఉచిత బస్సు, 500 రూపాయలకే ఎల్పీజీ కనెక్షన్, గృహజ్యోతి, రైతు భరోసా, రైతు భీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. లంకల గ్రామానికి ఇల్లు లేని నిరుపేదలకు 50 ఇండ్ల వరకు తప్పకుండా మంజూరు చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఒక్క లంకల గ్రామానికి మాత్రమే 587 మంది రైతులకు రుణమాఫీ అయినట్లు, మొత్తం ఆరు కోట్ల 56 లక్షల రూపాయలు రుణమాఫీ అయినట్లు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. లంకాల నుండి రాంపూర్ గేటు వరకు నాలుగు నర కోట్ల రూపాయల రోడ్డును మంజూరు చేసినట్లు గ్రామ ప్రజలకు తెలిపారు. అదేవిధంగా సభలో ఒక పెద్దాయన లంకాల గ్రామం నుండి ఉండ్యాల వరకు మట్టి రోడ్డు కావాలని అడిగిన వెంటనే తప్పకుండా వేయిస్తానని ఎమ్మెల్యే వాగ్దానం ఇచ్చారు. త్వరలోనే రాజీవ్ యువశక్తి పథకం కింద నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కింద నాలుగు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం ఇవ్వనున్నమన్నారు. నిజమైన తెలంగాణ పేదవాడు కలల కన్న తెలంగాణ ఇదేనని ఆయన తెలిపారు. అంతకు ముందు గ్రామంలో రూ.20 లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను, అంగన్ వాడీ భవన నిర్మాణ పనులను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా నర్వ మండల పరిధిలోని సిపూర్, ఉందేకోడ్, రాంపురం వివిధ గ్రామాలలో సన్న బియ్యం పథకం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, నర్వ మండల ప్రత్యేక అధికారి హీర్యా నాయక్, ఏఈఓ అఖిల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి, లంకాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్ల శ్రీనివాస్, డీలర్ స్వర్ణలత, సుదర్శన్ గౌడ్, ఎల్ శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సన్న బియ్యం పథకం

### కొమటికుంట గ్రామంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ



**లింగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోమిటికుంట గ్రామంలోని చౌక ధర దుకాణంలో సన్న బియ్యం పథకంలో భాగంగా లబ్ధిదారులకు బియ్యాన్ని సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలతో పాటు నిరుపేదలు సన్న బియ్యం అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతి ఒక్కరి కడుపు నింపాలనే లక్ష్యంతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీలో గొప్ప పథకానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో భాగంగా పేదలకు అందించే ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరుచుతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు, లింగాల పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, దారారం శ్రీశైలం, స్థానిక నాయకులు వడ్డె తిరుపతయ్య,సంకి సుదర్శన్, సంకీ శ్రీరాములు, కటిక శివాజీ, జంగి రెడ్డి, రమేష్, ముస్తాఫ కసీం స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిలార్ పల్లి లో శ్రీరామదాసు వీధి నాటక ప్రదర్శన.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు సిలార్ పల్లి లో శ్రీరామదాసు వీధి నాటక ప్రదర్శన నిర్వహించారు. ఇప్పుడున్న టెక్నాలజీ యుగంలో అంతరించిపోతున్న వీధి నాటకాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సిలార్ పల్లిలో వీధి నాటక ప్రదర్శన నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు, ప్రభుత్వం వీధి నాటకాలను ప్రోత్సహించాలని, వారికి ప్రత్యేక గుర్తింపు అందించాలని నాటకా కళాకారులు కోరారు, ఈ కార్యక్రమంలో కళాకారులు పుట్ట జంగయ్య, పుట్ట అంజనేయులు, కడారి అంజయ్య, పుట్ట శ్రీనివాసులు, కుంభం కృష్ణయ్య, పుట్ట వెంకటయ్య, దాసరి మల్లయ్య, కుందారపు శ్రీను, జాజాల శివ, వావిళ్ళ వెంకటయ్య, నాప శివ, కుంభం వెంకటస్వామి, జట్టపు మల్లయ్య, బండారు శివ, కడారి పర్వతాలు, తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందించిన రమేష్ నాయక్.



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మండలంలో ఉన్న గంగ నాయక్ తండ చెందిన మూడవత్ హర్యానాయక్ అనారోగ్య కారణాలవల్ల చనిపోవడం జరిగిందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్ తెలిపారు. వారి అంత్యక్రియలకు మానవత్వం చాటుకుని కాట్రావత్ రమేష్ నాయక్ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తౌరియా నాయక్ గిరిజన గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బీజేపీ : రాష్ట్ర కోశాధికారి భండారి శాంతికుమార్



**పాలమూరు మేజర్ న్యూస్ :** 1980 లో పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి ప్రజల మధ్యన ఉన్నందుకే ఇవాళ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ అవతరించిందని బీజేపీ రాష్ట్ర కోశాధికారి భండారి శాంతికుమార్ అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ లోని ఆయన నివాసంపై బీజేపీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా భండారి శాంతికుమార్ మాట్లాడుతూ డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలకు అనుగుణంగా సిద్ధాంతం ప్రకారం బీజేపీ ముందుకు వెళ్తుందన్నారు. 1984 వ సంవత్సరంలో కేవలం రెండు స్థానాలలోనే విజయం సాధించిన పార్టీ క్రమక్రమంగా ఎదిగి బలమైన శక్తిగా అవతరించిందన్నారు. క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసే వారికి బీజేపీలో ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. విలువలు , సిద్ధాంతాల కోసం పనిచేసే వారు బీజేపీలో ఉన్నారని శాంతికుమార్ స్పష్టం చేశారు. నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో సమర్థవంతమైన పరిపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కొండయ్య, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, నంబి రాజు, ఆంజనేయులు, పిల్లి సూర్యనారాయణ, నాగరాజు, మఠం మయుర్నాథ్, కురుమూర్తి, మల్లేష్, కిట్టు, రవి నాయక్, మున్నూర్ రాజు, దోమ సాయి కుమార్ పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాడుదాం



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** అసంఘటిత కార్మికుల సమస్యల సాధనకు కార్మికులందరూ కలిసి పోరాడాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు దేవదానం పిలుపునిచ్చారు సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఈనెల 20న జరిగే దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేసేందుకు మంగళవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలనీ ఆయన కోరారు. అసంఘటిత కార్మికులకు సోషల్ సెక్యూరిటీ కల్పించడానికి వచ్చిన చట్టాలు పి.ఎఫ్., %డ% ఈఎస్ఐలు అమలుకు నోచుకోవడం లేదన్నారు .దేశంలో 40 కోట్ల మంది కార్మికులు వున్నా కాని ప్రావిడెంట్ ఫండ్ (పి.ఎఫ్.) కేవలం 7 కోట్ల మంది కార్మికులకు మాత్రమే అమలు జరగడం సిగ్గుచేటన్నారు. మోడీ అధికారానికి వచ్చిన తర్వాత ఉన్న చట్టాలను తొలగిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలో ఈ.పి.ఎఫ్. పెన్షన్ లబ్దిదారులు 80 లక్షలకు పైగా వున్నా సంవత్సరాల తరబడి పి.ఎఫ్. వాటా చెల్లించి 58 సం? రిటైర్డ్ మెంట్ తర్వాత కనీస పెన్షన్ రూ. 1000 నుండి రూ.2000 లోపు అందడం వలన వృద్ధాప్యంలో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు . కనీసం ఈ.పి.ఎఫ్. పెన్షన్ రూ.9 వేలు వుండాలని, రిటైర్డ్ అయిన వారికి తగిన సామాజిక భద్రత వుండాలని డిమాండ్ చేస్తూ జరిగే కార్మిక సమ్మెకు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్లకు అమ్మివేసే చర్యలను నిరసిస్తూ, పేదలకిచ్చే సంక్షేమ పథకాలను ఎత్తివేసే కుట్రలను తిప్పికొట్టాలని, పారిశ్రామికవేత్తలకు కోట్లాది రూపాయల రాయితీలు, బ్యాంకులను లూటీ చేయడానికి అవకాశం కల్పించే మోడీ చర్యలను నిరసిస్తూ మే 20 న జరిగే దేశ వ్యాప్తంగా కార్మిక – ఉద్యోగ సార్వత్రిక సమ్మె"ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి ఓ సి జిల్లా అధ్యక్షులు కోల వెంకటన్న ,చంద్రన్న, కొండన్న, పెంటన్న ,వెంకటేష్ గౌడ్, వెంకటన్న లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బీసీనీ ప్రకటించాలి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బీసీనీ ప్రకటించాలని బీసీ సమాజ్ ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశాడు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో కార్పొరేషన్ చైర్మన్ ల పదవుల్లో గాని నామినేటెడ్ పోస్టులో గాని ఇతర ప్రాధాన్యత గల పోస్టుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.
ఇటీవల ప్రకటించిన రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పోస్టుల్లో కూడా బీసీలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి తీవ్ర నిరాశనే మిగిలిందన్నారు. పాలమూరు జిల్లాలో మూడా చైర్మన్ మినహా మిగతా అన్ని ప్రాధాన్యత కమిటీలలో రెడ్డి వర్గానికి అత్యధిక ప్రాముఖ్యతను ఇచ్చారని తెలియజేస్తూ ప్రస్తుతం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా, ఎమ్మెల్యేగా రెండు బాధ్యతలు నిర్వహిస్తున్నాడు కాబట్టి జిల్లా అధ్యక్షునిగా బీసీలకు అప్పగించాలని బీసీ సమాజ్ డిమాండ్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని మొదటినుంచి పార్టీలు మారకుండా ఉంటూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపులో తన వంతు పాత్రను పోషించిన సంజీవ్ ముదిరాజ్ కు అధ్యక్ష పదవికి అర్హుడని అదేవిధంగా న్యాయవాదిగా, కాంగ్రెస్ పార్టీలో ఉంటున్నా మరో బీసీ నాయకుడు ఎన్ పి వెంకటేష్ కూడా అధ్యక్షునిగా అన్ని అర్హతలు ఉన్నాయన్నారు.వీరిలో ఒకరికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినట్లయితే బీసీలకు గుర్తింపు ఇచ్చినవాళ్లు అవు తారని శ్రీనివాస్ సాగర్ అన్నారు.

## దేవాలయ పునర్నిర్మాణ అభివృద్ధికి తనవంతు సహాయంగా విరాళం అందజేత.



**దేవరకద్ర , మేజర్ న్యూస్ :** దేవరకద్రలోని శ్రీ శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలోని దేవాలయ అభివృద్ధికి విరాళం అందజేసిన విజయ్. దేవరకద్ర బీసీ కాలనీకి చెందిన రేడియం వర్క్స్ విజయ్ విరప్పయ్య స్వామి దేవాలయం వద్ద హిందూమతంలోకి మారి దేవాలయాభివృద్ధికి 11,116 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారికి, వారి కుటుంబ సభ్యులకు ఈశ్వర వీరప్పయ్య స్వామి కృప కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని అర్చకులు నాగరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలు, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరప్పయ్య స్వామి దేవస్థాన చైర్మన్ నరసింహారెడ్డి, ఆది హనుమంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, దేవరకద్ర పట్టణ వాసులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కె మోష మృతి పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కె మోషే అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మోష పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ను ఇచ్చారు దహన సంస్కారాల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఎంఎల్ఏ ఆర్థిక సాయం రూ10,000 లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టి.పిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి మురళి యాదవ్ భగవంతు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య రానివ్వవద్దు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** వేసవికాలం దృష్ట్యా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో మంచినీటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ఆదేశించారు. సోమవారం అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని వార్డులలో మంచినీటి కొరత రాకుండా చెడిపోయిన తాగునీటి బోర్లకు కొత్త మోటార్లు బిగించి వెంటనే అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 13 కొత్త బోరు మోటర్లు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడ కూడా ప్రజలకు నీటి ఇబ్బంది రాకుండా చూడాలని ఆమె కోరారు. మిషన్ భగీరథ వాటర్ తక్కువ రావడం వల్ల అక్కడక్కడ కొద్దిగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఇకముందు ఈ సమస్య తలెత్తకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు.పట్టణంలో ఎక్కడ కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వాటర్ డిపార్ట్మెంట్ వారికి చైర్మన్ పుష్పలత ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, మిషన్ భగీరథ ఏఈ వినోద్ ,మున్సిపల్ ఏ.ఈ.గాయత్రి, కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి,బుక్క మహేష్,కుమ్మరి రాజు, నాయకులు కోనేటి నరసింహులు, బికెఆర్, కొండల్, వాటర్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ ఐ సి ఏజెంట్ మృతి లియాఫీ రూ. 25000 లు అందజేత



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చి%శీ%తల గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ కే మోష కోడ్ నెంబర్ 35 17 మృతి చెందడంతో సోమవారం మహబూబ్ నగర్ బ్రాంచ్ లిఫియా కార్యవర్గ సభ్యులు ఎల్ఐసి ఏజెంట్లు మృతుని స్వగ్రామానికి చేరుకొని పార్థివ దేహానికి పూల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి లిపియా మెంబర్షిప్ రూపాయలు 25000/- దహన సంస్కారాలకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ హన్మంత్ రెడ్డి జనరల్ సెక్రెటరీ బసిరెడ్డి డివిజనల్ నాయకులు లాలప్ప. ఆత్మకూరు ప్రెసిడెంట్ ఖాజామొయినొద్దీన్ మరియు కృష్ణమూర్తి ఆనంద్ నసీర్ కురుమన్న వెంకటయ్య శ్రీరామ్ నారాయణ శ్రీనివాస్ గౌడ్ రాజు తోటి ఏజెంట్ మిత్రులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ 105చెక్కులను 30 లక్షల 7వేల రూపాయలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. సకాలంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేసినందుకు లబ్ధిదారులు ప్రజా ప్రభుత్వానికి చిన్నారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోవనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం. రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కమ్మర్ మియా,వనపర్తి జిల్లా మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి పట్టణ కార్యదర్శి అడ్వకేట్ బాబా, వనపర్తి మండల అధ్యక్షుడు నారాయణ,పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రాములు యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు,కోళ్ల వెంకటేష్, జానంపేట నాగరాజు, సాహ దేవుడు,కుమ్మరి గోవిందు,అసిఫ్, బాల్ రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆవుల చంద్రశేఖర్, రాగి అక్షయ్, అనిల్ నాయుడు, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా గట్టు రాజు, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సోప్పరి రమేష్ , మద్దిలేటి, షేర్ పల్లి వెంకటేష్ సాగర్, జానంపేట ఇమ్రాన్, రాఘవేంద్ర రెడ్డి, బాల్ చందర్ ,కొండ రవీందర్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్ , రాములు,బుచ్చన్న, కృపాకర్ రెడ్డి, ఎల్ల స్వామి, బొట్టు శీను, విక్రం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో 46, దరఖాస్తులు
### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా, వాటిని ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. అమరేందర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజావాణిలో నమోదయ్యే ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి సమస్యలపై అధికారులు ఎల్లప్పుడూ స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు సరైన సమాచారం అందించాల్సిన బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ మొత్తం 46, దరఖాస్తులను సమర్పించారు. ఈ దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతులు ప్రతి గింజను మార్కెట్ యార్డులోనే విక్రయించాలి.
### మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతులు ప్రతి గింజను మార్కెట్ యార్డులోనే విక్రయించాలని మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్ తెలిపారు. కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం వేరుశనగ క్వింటాలకు గరిష్ట ధర 6299, మద్యాంతర ధర 5759, కనిష్ట ధర 4009 ధర పలికింది, అదేవిధంగా ఆముదాలు గరిష్ట ధర 5909, మధ్యంతర ధర 5909, కనిష్ట ధర 5909 ధర పలికింది, 21 మంది రైతులు 108 క్వింటాల వేరుశనగ, నాలుగు క్వింటాల ఆముదాలు మార్కెట్ యార్డులో విక్రయించారు, మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో నీటి వసతితోపాటు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దళారుల చేత రైతులు మోసపోవద్దని తమ పండించిన పంటను మార్కెట్ యార్డులోనే విక్రయించాలని సూచించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు, మార్కెట్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్ పేర్కొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి. - ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అన్ని పోటీ పరీక్షలలో ఉత్తమ స్థాయిలో రిజల్ట్ తీసుకుని రావాలన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని కొమ్ము చేయకుండ, సెల్ ఫోన్లు, టీవీలు చూస్తూ సమయం వృధా చేయకూడదని, అవసరాలకు మాత్రమే వాటిని వాడాలని మిగతా సమయాలలో వాటిని పక్కకు పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మోడల్ స్కూల్ నందు అపెక్స్ ఐఐటి , జేఈఈ మెయిన్స్ వారు నిర్వహించిన ఫలితాలలో 9వ తరగతి నుంచి శ్రీ లలిత 8వ తరగతి నుంచి కే జోష్న ఏడవ తరగతి నుంచి టి నవీన్ కుమార్ ఆరవ తరగతి నుంచి ఎం వైష్ణవి స్కూల్ స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకొని జాతీయస్థాయికి ఎన్నికవ్వడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో స్థానిక మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి నరేష్ గారు పాల్గొని విజేతలకి మెడల్స్ మరియు పాఠశాల విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ గౌడ్ సార్ గారు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో 45వ రోజు కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్
## - ప్రతిరోజు 20 మీటర్ల మేర టిబిఎం శిథిలాల తొలగింపు





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలో గల దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్బీసీ టన్నల్ లో 45 రోజులుగా సహాయక చర్యలు రిస్క్యూ టీం ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి ప్రతిరోజు 20 మీటర్ల మేర టిబిఎం శిథిలాలను తొలగిస్తున్నారు ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి 30 మీటర్ల వరకు డేంజర్ జోన్ గా కంచెను ఏర్పాటు చేశారు.టన్నెల్ లో నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో భారీ మోటార్లతో నీటిని బయటకు పంపుతూ పంపుతున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి 30 మీటర్ల వరకు డేంజర్ జోన్ గా కంచె ఏర్పాటు ఏర్పాటు చేశారు. శిధిలాలను జెసిబి సహాయంతో తొలగిస్తున్నారు. ఊట నీటిని భారీ మోటార్లతో బయటకు పంపుతున్నారు సహాయక బృందాలు జి.ఎస్.ఐ మేరకు తవ్వకాలు కొనసాగిస్తున్నారు.లేజర్, ప్లాస్మా కట్టర్లతో అడ్డంగా పడి ఉన్న ఇనుప శిథిలాలను సిబ్బంది కట్ చేస్తున్నారు. రెస్క్యూ ఆపరేషన్ ప్రత్యేక ఐఏఎస్ అధికారి శివశంకర్ లోతేటి దగ్గర ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

# విధ్యార్ధుల కు చట్టాలపై అవగాహన



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ గారి ఆదేశాల మేరకు సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ పీజీ కాలేజ్ నందు నిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ టు పర్సన్స్ విత్ మెంటల్ ఇల్నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబులిటీస్ స్కీం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ ఏసిపి శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హాజరై మాట్లాడుతూ దివ్యాంగులు తమ హక్కులు పొందే విధంగా కేంద్ర రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు సామర్థ్యాన్ని పెంచుకొనుటకు పరిస్థితులు కల్పించాలని వైకల్యం కారణంగా తక్కువ చూపు చూడరాదని వ్యక్తిగత స్వేచ్ఛను హరించరాదని అనువైన వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు వైకల్యం గల వ్యక్తులను ఏ పద్ధతిలోనైనా హింసించడం క్రూరంగా ప్రవర్తించడం అనుమతి లేకుండా పరిశోధనలు చేయడం దాడి చేయడం బెదిరించడం ఆహారం ఇవ్వకపోవడం లైంగికంగా వేధించడం వంటి చర్యలు ఎవరైనా చేసినట్లయితే వారికి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధ్యార్ధుల కు చట్టాలపై అవగాహనఉంటుందని అదేవిధంగా 50 వేల నుంచి ఐదు లక్షల వరకు జరిమానా విధించబడుతుందని అన్నారు తల్లిదండ్రుల నుండి కుటుంబ సభ్యుల నుండి దివ్యాంగులను అకారణంగా విడదీయరాదని ప్రతి వికలాంగుడు ఓటు హక్కు కలిగి ఉంటాడని విద్యాసంస్థల్లో వివక్ష లేకుండా ప్రవేశాలు కల్పించడం అందరితో సమానంగా విద్య వినోదాత్మక అవకాశాలు కల్పించాలని భవనాలు ప్రాంగణం ఇతర వస్తువులన్నింటిని వైకల్యం గల పిల్లలకు అనవుగా అందుబాటులో ఉండునట్లు చూడాలని సంజ్ఞా భాష బ్రెయిలీ లిపిలో అర్హత గల వైకల్యం గల ఉపాధ్యాయులను నియమించాలని వయోజన విద్యానందించి వృత్తి శిక్షణ స్వయం ఉపాధి ఏర్పాటు చేసి వారికి తగిన పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు రుణ సదుపాయం ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని దివ్యాంగులకు కూడా క్రీడా ఉత్సవాలు నిర్వహించి వారి భాగస్వామ్యం కల్పించాలని అన్నారు ఇతర సమస్య లేవైనా ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి రక్షణ పొందాలని అన్నారు ఉచిత న్యాయ సలహాలు కొరకు 15100 కు సంప్రదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై కృష్ణయ్య ఇతర లెక్చరర్స్ లోక్ అదాలత్ నెంబర్ ఎస్ ఆర్ సత్యనారాయణ రావు విద్యార్థులు పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోలాటం పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం



**నాగర్ కర్నూల్(ఉప్పునుంతల), మేజర్:** ఉప్పునుంతల గ్రామంలో శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర చెన్నకేశవ స్వామి శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి నిర్వహించిన కోలాటం పోటీల్లో మొత్తం ఐదు జట్లు పాల్గొన్నారు. పాల్గొన్న జట్లు చిన్నారులు తమ వస్త్రధారణతో మరియు పాటలతో ప్రజలను అలరింప చేశారు. మొదటి బహుమతి సదగోడు గ్రామానికి 15000, రెండవ బహుమతి 10000 ఉప్పునుంతల గ్రామానికి. మూడవ బహుమతి 5000కేజీవీబీ పాఠశాల. విద్యార్థులు బహుమతి ధాత కట్ట నారాయణరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ రెడ్డి. ఉప్పునుంతల మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టానంత రెడ్డి. మాజీ ఎంపీపీ అరుణా నర్సింహారెడ్డి. కొత్త అచ్యుతారెడ్డి మరియు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## దేవాలయ ముఖద్వారం నిర్మాణానికి శంకుస్థాపన



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** కీర్తిశేషులు నాగర్ కర్నూల్ మాజీ సర్పంచ్ వంగా శరత్ బాబు జ్ఞాపకార్థంనిర్మాణం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ని హౌసింగ్ బోర్డ్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం "ముఖద్వారం" వంగ శరత్ బాబు జ్ఞాపకార్థం నిర్మించేందుకు ఆయన సతీమణి వంగా రామలత కుమార్తె శ్రీమతి సాహితి.. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి సోమవారం రోజు శంకుస్థాపనకార్యక్రమం చేపట్టారు.

# పేదలకు పౌష్టికాహారం
## అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
### కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కడుకుంట్ల శ్రీధర్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించడమే రాష్ట్ర ప్రభుత్వాలక్షమని అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కడుకుంట్ల శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లిగ్రామంలో సన్న బియ్యం పథకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కడుకుంట్ల శ్రీధర్ రెడ్డి రేషన్ షాప్ డీలర్ చింత నాగలక్ష్మి, చింత కృష్ణయ్యఆవుల బాలస్వామి %ఙ%నిరంజన్ అతినార లక్ష్మణ్ చీమలరా విష్ణువర్ధన్ రెడ్డి కడుకుంట్ల రాఘవేందర్ రెడ్డి సింహన్న చింత కురుమూర్తి ముద్దుల ముత్యాలు మహిళలు అలివేల ఉషమ్మ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757